# వైద్య పోస్టుల భర్తీ ఏపీపీఎస్సీ చేతికి!

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో వైద్యుల భర్తీని ఏపీపీఎస్సీ చేపట్టనుంది. ఈ మేరకు వివిధ శాఖలను రాష్ట్ర సర్కారు ఆదేశించింది. ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లు రావడం, రాత పరీక్షలు తదితర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరుగుతోందని, దీంతో ఆస్పత్రుల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని 1990 తర్వాత ఏపీపీఎస్సీ రిక్రూట్‌మెంట్ నుంచి వైద్యుల నియామకం తొలగించారు. ఇప్పుడు మళ్లీ వైద్య పోస్టుల భర్తీని ఏపీపీఎస్సీకే ఇవ్వాలంటూ ఆదేశాలిచ్చింది. ఈ మేరకు ఏపీవీవీపీ ఆస్పత్రుల్లో సుమారు 205 స్పెషలిస్టుల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తించారు. నేడో రేపో సర్వీస్ కమిషన్‌కు జాబితా పంపివ్వనున్నారు. ఎంబీబీఎస్ అనంతరం డిప్లొమా, పీజీ చేసిన వారు ఈ పోస్టులకు(సివిల్ అసిస్టెంట్ సర్జన్ ) అర్హులు.